క్లుప్తంగా

కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

త్రిపురారం : గ్రామ సభల్లో నూతన రేషన్ కార్డుకు నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని త్రిపురారం ఎంపీడీఓ విజయకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో మండల స్థాయి అధికారులతో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఇప్పటికే విడుదల చేసిన రేషన్ కార్డు లిస్ట్‌లో పేరు రాకపోయిన ఆందోళన చెందకుండా దరఖాస్తు చేసుకోవాలి గ్రామ సభల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు విధానాలపై తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపు తాటిచెట్టు ఎక్కే యంత్రంపై అవగాహన

కొండమల్లేపల్లి : దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామంలో తాటిచెట్టు ఎక్కే యంత్రంపై సోమవారం అవగాహన కల్పించనున్నట్లు కొండా లక్ష్మణ్ బాపూజీ మెట్ట ఉద్యాన పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ రాజాగౌడ్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు కేరళకు చెందిన డాక్టర్ అగస్టిన్ జరాడ్ హాజరవుతున్నట్లు తెలిపారు.

నేడు మిర్యాలగూడలో సినీ స్వరాభిషేకం

మిర్యాలగూడ అర్బన్ : ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్‌బాబు జయంతి, వర్ధంతుల సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం సినీ స్వరాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళావేదిక నిర్వాహకులు తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి మాట్లాడారు. ఆహ్వానించిన వారిలో కళా వేదిక నిర్వాహకులు ఏలే సత్యనారాయణ, శ్రీనివాసచారి, ఎం.సత్యనారాయణచారి, కందుకూరి సుదర్శన్, కె.మురళీధర్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గుర్రంపోడు : మండలకేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు అర్హత గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి నోముల యాదగిరి శనివార ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 40 ఏళ్లలోపు వయస్సు, పదవ తరగతి ఉత్తీర్ణత, స్థానికులై, సెక్యూరిటీలో అనుభవం గల మహిళా అభ్యర్థులు ఈ నెల 21వ తేదీలోగా మండల విద్యావనరుల కేంద్రంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

వీఓఏల మండల కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

హాలియా : తిరుమలగిరి(సాగర్) వీఓఏల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఓఏల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీఓఏల మండల అధ్యక్షురాలుగా ఉయ్యాల అజిత, ప్రధాన కార్యదర్శిగా జటావత్ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఆంగోతు రూప్లా నాయక్, సహాయ కార్యదర్శిగా వంగూరి జ్యోతి, కోశాధికారిగా రమావత్ కరుణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వీఓఏలు ఆంగోతు మీక్యానాయక్, లాలు నాయక్, బాలకృష్ణ, రమేష్ నాయక్, లింగాల యాదగిరి, సైదానాయక్, కృష్ణ నాయక్, కోటమ్మ, కవిత, ధనమ్మ, ఈశ్వరమ్మ, మౌనిక, రవి నాయక్, రామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుడికి నివాళి



నివాళులర్పిస్తున్న మాజీ మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డి

త్రిపురారం : త్రిపురారం గ్రామ పంచాయతీలో వాటర్ మెన్‌గా పని చేస్తున్న సత్తిరెడ్డి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందాడు. శనివారం నిడమనూరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలసి మృతుడు సత్తిరెడ్డి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నరేష్, అనుముల శంకర్ రెడ్డి, బండారు మాణిక్యం, బుసిరెడ్డి జానిరెడ్డి, గోన్నూరు కృష్ణారెడ్డి, వలసాని ఎల్లయ్య, కొడి నాగయ్య, డాలు భాస్కర్ పాల్గొన్నారు.

అయినా..తీరు మారలే!

- తహసీల్దార్ కార్యాలయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది
- సమయపాలన పాటించడం లేదని ఆరోపణ
- ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం
- ఇప్పటికే పలువురు అధికారుల సస్పెన్షన్



కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వివాదాలకు నిలయంగా మారింది. అధికారుల సమయపాలన పాటించరని, విధుల్లో నిర్లక్ష్యం చేస్తారని ఆరోపణలు ఉన్నాయి. అంతేగా కార్యాలయానికి కూడా సొంత భవనం లేక రికార్డుల భద్రపర్చుకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. నూతన మండలంగా ఏర్పాటైన తర్వాత మండల రెవెన్యూ కార్యాలయాన్ని స్థానిక పట్టుపరిశ్రమ కేంద్రంలోని భవనంలో కొనసాగిస్తున్నారు. ఈ నూతన మండలంలోని 24 గ్రామపంచాయతీలకు సంబంధించిన భూ రికార్డులు మొత్తం కూడా ఈ రెవెన్యూ కార్యాలయం నుంచే కొనసాగిస్తున్నారు. 2019 సంవత్సరంలో ధరణి ఏర్పడి తర్వాత ఈ భూ రికార్డులు అస్తవ్యస్తంగా మారాయి. రైతులకు తెలియకుండానే ధరణిలో రికార్డులు మారడంతో ఆ రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డా ఘటనలూ ఉన్నాయి.

విధుల్లో నిర్లక్ష్యం

అంతేగాక అధికారులు మధ్యాహ్నం తర్వాత రిజిస్ట్రేషన్లు ప్రారంభించి సాయంత్రం వరకు చేపట్టడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. గతంలో ఇక్కడ పని చేసిన తహసీల్దార్, సిబ్బంది పలు ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ అయ్యారు. ఈ తహసీల్దార్ కార్యాలయంలో పని చేసే కింది స్థాయి ఉద్యోగులు కూడా సమయపాలన పాటించరని, చేతులు తడపనిదే ఫైల్స్ ముందుకు జరగవని పలు విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా కల్యాణ లక్ష్మి, షాదిముబారక్, కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే విషయంలో కాలయాపన చేస్తూ ప్రతి సంతకానికి ముడుపులు ముట్టజెప్పాల్సిందే ననే విమర్శలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే పట్టా భూములను పాసుపుస్తకాల్లో ఎక్కించడానికి మూడేళ్ల నుంచి ఇక్కడ ప్రింటర్ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతుంది. మొత్తం మీద కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పని చేసే పైస్థాయి ఉద్యోగుల నుంచి మొదలు పెడితే కింది స్థాయి ఉద్యోగుల వరకు ఆడిందే ఆట.. పాడిందే పాటగా పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పలు సమస్యలు ఉన్నాయి. అధికారులు కూడా సమయపాలన పాటించడం లేదని, కింది స్థాయి ఉద్యోగులు సరైన సమయానికి రాకపోవడం నా దృష్టికి వచ్చింది. అధికారులు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తెలిస్తే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం.

– రమణారెడ్డి, ఆర్డీఓ, దేవరకొండ

దేవరకొండ ఖిలా అభివృద్ధికి కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ : ఖిలా ఆవరణలో పార్క్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : దేవరకొండ ఖిలా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. శనివారం దేవరకొండ ఖిలా ఆవరణలో రూ.5కోట్లతో నిర్మించిన పార్క్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవరకొండ ఖిలాను పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. పార్క్ ఏర్పాటుతో దేవరకొండ పట్టణ ప్రజలకు ఆహ్లాదం దరిచేరనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ,డీఈ మనోహర,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్‌అలీ, కమిషనర్ సుదర్శన్, కౌన్సిలర్‌లు భూదేవిసైదులు, మల్లీశ్వరిఅశోక్, రయిస్, మురళి, జయప్రకాష్, శ్రీను, ప్రదీప్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారికతే ప్రభుత్వ లక్ష్యం

చింతపల్లి: మహిళా సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం మహిళలకు వివిధ రంగాలలో శిక్షణ ఇస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సాధికారికత శిక్షణ పొందిన చింతపల్లి మండల కేంద్రానికి చెందిన అక్బరి బేగంకు శనివారం ఎమ్మెల్యే బాలు నాయక్ మెమొరండంను అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావడానికి తమ ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో హోటల్ మేనేజ్మెంట్ కుట్టు మిషన్, అల్లికలు వంటి రంగాల్లో శిక్షణ ఇప్పించడమే కాకుండా ఆర్థిక సమకారం కూడా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు జాంగిర్, రియాజ్ పాషా, సలీం, ముషావర్, చెట్లపల్లి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి ఫైల్ పెండింగ్‌పై విచారణ



లబ్ధిదారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆంజనేయులు

డిండి : మండల పరిధిలోని పడమటితండాకు చెందిన రాత్లావత్ అఖిలకు సంబంధించిన కల్యాణ లక్ష్మీ ఫైల్‌ను ఉన్నతాధికారులకు పంపించేందుకు డబ్బులు డిమాండ్ చేసిన ఆర్ఐ.శ్యామ్‌నాయక్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న సంగతి తెలిసిందే. ఏడాది కాలం నుంచి కల్యాణ లక్ష్మి ఫైల్‌ను పెండింగ్ ఉంచడానికి గల కారణాలను శనివారం తహసీల్దార్ ఆంజనేయులు పడమటితండాల్లో అఖిల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. కల్యాణలక్ష్మి ఫైల్‌కు సంబంధించిన రిపోర్టు తయారు చేసి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సంతకం అనంతరం దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డికి త్వరలోనే అందజేస్తామని తహసీల్దార్ వారికి చెప్పారు.

నందమూరి తారకరామారావుకు నివాళి



మిర్యాలగూడ : ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళుర్పించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని టీడీపీ, మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సాగర్ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు నసీరుద్దీన్‌బాబా, వెంకన్న, పాటి గోపాలకృష్ణ, ఏచూరి అనంతరాములు, నూకపంగు కాశయ్య, బొంగరాల మట్టయ్య, జయరాజు, వెంకటేశ్వర్లు, వరలక్ష్మి, సైదులు, నాగేందర్, అంజిబాబు, మున్నూరు కాపు సంఘం నాయకులు అరుణ్‌కుమార్, శ్రీనివాస్, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, జంపాల సురేష్, పాతూరి ప్రసాద్, చలపతి ఉన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ధర్నా



ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

మిర్యాలగూడ టౌన్ : అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం మిర్యాలగూడ మండలం బి, అన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆ గ్రామ అఖిలపక్ష నాయకులు ధర్నా చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీఓ శర్మ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ రేషన్ కార్డుల కోసం చేపడుతున్న ఇంటింటి సర్వేను పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరారు. అదే విధంగా రాజకీయ జోక్యం లేకుండా అన్నీ వర్గాల ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వాకిటి వెంకన్న, కాతోజు వినోద్‌కుమార్, కాతోజు విజయ్‌కుమార్, సంగం సత్యనారాయణ, చేగోండి నాగరాజు, అంబటి ఉమాకాంత్‌రెడ్డి, బచ్చలకూరి పెద కోటయ్య, సువరాజ్, అంజి, సైదులు, గంగరాజు, శ్రీను, అంజిరెడ్డి, లింగయ్య తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

హాలియా : అనుముల మండలంలోని మదారిగూడెం గ్రామానికి చెందిన మహ్మద్ జానిమియా అనారోగ్యంతో బాధపడుతూ నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ సుమతిపురుషోత్తం, నాయకులు అల్లి పెద్దిరాజు యాదవ్, కుందారపు సైదులు, మున్నా, సైదులు, ఆవుల సైదులు, అబ్దుల్ హాలీం, బూరుగు సైదులు, అప్జల్ ఖాదర్, శ్రీనివాస్ యాదవ్, జలీల్, జానీ, యూసుఫ్, అయూబ్, రసూల్, ఇసూబ్, ఖాదర్ ఉన్నారు.

పైపులైన్ నిర్మాణానికి సర్వే



సర్వే చేస్తున్న అధికారులు

అడవిదేవుపల్లి : మండలంలోని చిట్యాల గ్రామ సమీపంలో చేపడుతున్న దున్నపోతుల గండి నిర్మాణంలో భాగంగా చిట్యాల గ్రామం నుంచి దున్నపోతుల గండి వరకు 8కిలో మీటర్ల మేరకు పైపులైన్ నిర్మాణానికి కావాల్సిన భూమిపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు శనివారం సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మండల సర్వేయర్ లక్ష్మణ్, ఏఈఈలు సతీష్, విశాల్, వీఆర్ఏలు సయ్యద్ పాషతో పాటు పలువురు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి



పెద్దఅడిశర్లపల్లి : దుగ్యాలలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ రమణారెడ్డి



మిర్యాలగూడ : వెంకటాద్రిపాలెంలో సర్వే చేస్తున్న అధికారులు



డిండి : ఎర్రారంలో అధికారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆంజనేయులు

పెద్దఅడిశర్లపల్లి : రేషన్ కార్డుల లబ్ధిదారుల అర్హుల ఎంపిక కోసం చేపడుతున్న సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని దుగ్యాలలో జరుగుతున్న రేషన్ కార్డుల సర్వేను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ చంద్రమౌళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా పథకంలో బాగంగా లబ్ధిదారులను ఎంపికకు మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారులు చేపడుతున్న సర్వే కొనసాగుతుంది. శనివారం రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు ఐదు బృందాలుగా ఏర్పడి మండలంలోని వెంకటాద్రిపాలెం, యాద్గార్‌పల్లి, గోగువారిగూడెం, కాల్వపల్లి గ్రామాలను పర్యటించి సాగు భూమి వివరాలను సేకరించి సాగుకు యోగ్యం కాని భూముల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఏడీఏ దేవ్‌సింగ్, ఏవో సైదానాయక్, ఏఈవోలు షఫి, రమ్య, ఆఫ్రీన్, గోపి రమేష్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, మృదుల తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

డిండి : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అందించనున్న రైతు భరసా పథకానికి సంబంధించి సాగుకు యోగ్యం కాని వ్యవసాయ భూముల గుర్తింపు ప్రక్రియ మండలంలో శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎర్రారం గ్రామ శివారులో సబంధిత అధికారులు నిర్వహిస్తున్న ఫీల్డ్ ఎంక్వయిరిని ఆయన పరిశీలించి వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ముత్తయ్య, జూనియర్ అసిస్టెంట్ శ్రీను, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



పట్టుబడిన నల్లబెల్లం, సారా, పట్టికతో ఎక్సైజ్ అధికారులు

డిండి : మండలంలోని ప్రతాప్‌నగర్, డిండి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్లగడ్డ తండాల్లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కిషన్ పర్యవేక్షణలో శనివారం ఎక్సైజ్ అధికారులు, డీటీఎఫ్ నల్లగొండ టీంలు కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు కేసులు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. అంతేగాక 10లీటర్ల సారాయి, 60కేజీల నల్లబెల్లం, 10కేజీల పట్టికను స్వాధీనం చేసుకొని 900లీటర్ల బెల్లం పానీయం డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు నరసింహ, వీరబాబు, మల్లేశ్ ఉన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

మిర్యాలగూడ : మండలంలోని దొండవారిగూడెంలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శనివారం మాజీ సర్పంచ్ భిక్షం, ఎంపీడీఓ శేషగిరిశర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు సరిగా అందక ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి నీటికి కొనుగోలు చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎంపీడీఓ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది



క్రీడలను ప్రారంభిస్తున్న న్యాయమూర్తి వేణు

మిర్యాలగూడ టౌన్ : క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి అన్నారు. శనివారం స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న క్రీడా పోటీలను సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుమబాలతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టుదలతో ఆడితే విజయం వరిస్తుందన్నారు. ప్రతి ఆటలో గెలుపు, ఓటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి. రామకృష్ణారెడ్డి, సకినాల వేలాద్రి, ఎండీ ఇబ్రహీం, పవన్‌కుమార్, ఉమాశంకర్, సాయి, కుమార్‌రెడ్డి, ఎల్లయ్యలతో పాటు జూనియర్, సినియర్ న్యాయవాదులు తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ పరిధిలో ద్విచక్ర వాహనం కోళ్ల బండి ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. దేవరకొండ పట్టణంలని జంగాలకాలనీకి చెందిన బన్ని తన స్నేహితుడైన రాజేష్‌ను పీఏపల్లి మండలంలోని మునావ్‌తండాలో దించి రావడానికి దేవరకొండ నుంచి తన ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. మార్గమధ్యలో కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపంలని హోటల్ వద్ద నాగార్జునసాగర్ నుండి వస్తున్న కోళ్ల బండి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న బన్ని అనే యువకుడికి తీవ్ర గాయాలై కాలు నుజ్జు నుజ్జు అయ్యింది. వెనుక ఉన్న రాజేష్ సాధారణ గాయాలయ్యాయి. ఇరువురిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బన్నిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. కాగా ఈ విషయమై తమకు ఇప్పటి వరకు ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీమెటీరియల్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గుర్రంపోడు : మండలంలోని నడికూడ, గుర్రంపోడు, తేనపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలల్లో లయన్స్‌క్లబ్ గెలాక్సీ నల్లగొండ ఆధ్వర్యంలో శనివారం పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ చార్టర్ సభ్యుడు ఎర్రబెల్లి కోటిరెడ్డి రూ.15వేలతో సమకూర్చిన 60 మెటీరియల్‌సను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ గెలాక్సీ అధ్యక్షుడు మారెడ్డి వెంకట్‌రెడ్డి, చార్టర్ సభ్యులు మనోహర్ రావు, బుర్రి నాగిరెడ్డి, హెచ్ఎంలు సంధ్యారాణి, క్షేత్రయ్య, సునీత, శ్రీరంజన్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్ట్‌లు సరికాదు



పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న వినోద్‌నాయక్

మిర్యాలగూడ : ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా తమను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. దామరచర్ల మండల పరిధిలోని గణేష్‌పాడు గ్రామపంచాయతీ పరిధిలో పెన్నా సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం పెంపునకు పర్యావరణ అనుమతి కోసం చేపట్టిన సంగతి తెలిసిందే. గతంలో పెన్నా సిమెంట్స్ యాజమాన్యం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ఇప్పుడు ఈ ప్రాంత ప్రజలకు అనేక రకాల మాయ మాటలు చెప్పి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం మంచి పద్ధతికాదన్నారు. ఈ ప్రాంత ప్రజలు సిమెంట్ పరిశ్రమ యాజమన్యానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో దయానంద్, ఎర్రానాయక్ ఉన్నారు.

సీపీఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వేములపల్లి : ఈనెల 25న సంగారెడ్డిలో నిర్వహించే సీపీఎం 4వ రాష్ట్ర మహాసభల ప్రచార పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు రొండి శ్రీనివాస్, పాల్వాయి రాంరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చల్లబొట్ల ప్రణీత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, అంజిరెడ్డి, వెంకటేశం, లింగయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని మైనవారిగూడెం గ్రామానికి చెందిన గట్టిబోయిన శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. దీంతో శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక ఇబ్బందులు పడుతుందని తెలుసుకుని స్థానికులతో పాటు మైనవారిగూడెం మిత్ర బృందం ఆధ్వర్యంలో శనివారం ఆ కుటుంబ సభ్యులకు రూ.35700లను ఆర్థిక సాయంగా అందజేశారు. అదే విధంగా శ్రీనివాస్ తల్లి లక్ష్మిదేవమ్మకు వీటిలోనే రూ15700లను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మైనం జానకిరాములు, మల్లేపల్లి భాస్కర్, ఎం శ్రీనివాస్, మున్నా, సైదులు, మల్లేపల్లి శోభన్ బాబు, న్యాయవాది మల్లేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికార సమితి సభ్యుల నియామకం

మిర్యాలగూడ టౌన్ : బీసీ రాజ్యాధికార సమితిలో ముగ్గురికి పదువులు కేటాయిస్తూ శనివారం ఆ సమితి జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి ఒక ప్రకటన జారీ చేశారు. సమితి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా కొమ్మరాజు నాగమణి, జిల్లా కార్యదర్శిగా చెవల వెంకటేశ్వర్లు, పట్టణ సమితి కార్యదర్శిగా నక్క వెంకన్నలను నియమించినట్లు పేర్కొన్నారు.

మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటాం



మట్టితరలింపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్ఐ శ్యాం

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఇన్‌చార్జ్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం ఆర్ఐ శ్యాం ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మట్టి తరలించే వారిని హెచ్చరించి వాహనాలను తిప్పి పంపించారు. అదే విధంగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద సంక్రాంతి పండుగ పురస్కరించుకొని యాదవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. మొదటి బహుమతిని అంగడిపేట మారమ్మయూత్ జట్టు గెలుపొందగా, ద్వితీయ బహుమతి యాదవ్‌టీం, తృతియ బహుమతి మేడారు జట్టు గెలుపొందాయి. గెలుపొందిన జట్లుకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవింద్ పాల్గొన్నారు.



మొదటి బహుమతి పొందిన అంగడిపేట మారమ్మ యూత్ జట్టు